# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


మంగళవారం | 30 ఏప్రిల్, 2024 | పేజీలు : 06


## ఎండలతో జాగ్రత్త: మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ఉదయం 9 గంటల నుండే భానుడు ఉగ్రరూపాన్ని చూపుతున్నాడని కూలీ పనులకు వెళ్లే వారు త్వరగా పని ముగించుకొని ఇంటికి చేరుకోవాలని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి పరివాహన ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వృద్దులు, చిన్న పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అవసరమైతేనే ఇండ్ల నుండి బయటకు రావాలని లేక పోతే రావద్దని మంత్రి సూచించారు.

# జన జాతర బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి



## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/రేగొండ:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే జన జాతర భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారని, ఈ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. సోమవారం జన జాతర ప్రాంగాణంలో ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ మీడియాతో మాట్లాడారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే జనజాతర బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఇట్టి సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్ధి డాక్టర్ కడియం కావ్య, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సరేఖ, ధనసరి అనసూయ సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఏఐసీసీ ఇంచార్జీ దీపాదాస్ మున్షి, జాతీయ నాయకులు రోహిత్ చౌదరి తో పాటు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యే లు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. కావున, ఈ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలిరావాలని అన్నారు. ప్రధాని మోదీని ఓడించి, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు. సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్ రేగొండ మండల కేంద్రంలో జరిగే జన జాతర మహాసభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బాధ్యులు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి సభా ప్రాంగాణంలో జరుగుతున్న ఏర్పాట్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. సభకు వివిధ రూట్లలో వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రాంతాలను ఎంపిక చేసి, చదును చేయాలని బాధ్యులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్సార్ వెంట డిసిసి అధ్యక్షులు ఆయుధ ప్రకాష్ రెడ్డి, అశోక్, ఎన్ఎస్ఆర్ సంపత్ రావు, అప్పం కిషన్ పలువురు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు ఉన్నారు.



### ఇవిఎంల పనితీరుపై

# ఏఆర్ఓలకు, నోడల్ అధికారులకు అవగాహన



## ఎన్నికల అధికారి ,కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** ఈవీఎం ల పనితీరుపై ఏఆర్ఓలకు, నోడల్ అధికారులకు .అవగాహన ఉండాలని,జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సంగారెడ్డి పిఎస్ ఆర్ గార్డెన్‌లో వీఆర్వోలు ,నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంల కమీషన్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈవీఎం ,వివి ప్యాట్‌ల తరచూ వచ్చే సమస్యలు వాటిని పరిష్కరించాలని, అన్న అంశాలపై నిపుణులు ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పని తీరుపై కనీస అవగాహన అది ఎన్నికల అధికారులు కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో మాస్టర్ ట్రైనర్లు మే నెల 1.2,7 ,8 తేదీలో రెండు విడుతలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ యంత్రాంగం ఈవీఎం ,వివిప్యాట్‌ల సమస్యలు వెంటనే పరిష్కరిచేందకు వీలుగా అధికారులకు ఈవీఎంల పనితీరుపై తరచూ వచ్చే సమస్యలపై శిక్షణ ఉపయోగ పడుతుందని ఆమె అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంగారెడ్డి, కామారెడ్డి, జిల్లా లోని పది మంది ఏఆర్ఓ లు ట్రైనింగ్ నోడల అదికారులు రెండు జిల్లాలను తహసీల్దారులు 205 మంది సెక్టోరియల్ అదికారులు సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన 55 మంది మాస్టర్ ట్రైనర్లు ఏఎల్ఎంటీలు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సంస్థల అధనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్సీ కార్పోరేషణ్ ఈడి రామాచారి ఆర్‌డిఓలు రాజు ,పాండు వసంత కుమారి అశోఖ్ చక్రవర్తి, నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

### మెదక్ ఎంపిగా నీలం మధును

# అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

## మంత్రి కొండ సురేఖ , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః** మెదక్ ఎంపీటా నీలం మధు ముదిరాజ్ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అమీన్ పూర్ మున్సిపాలిటీలో కాట శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో భారీ ర్యాలీ ముఖ్య అతిథులుగా మంత్రి కొండ సురేఖ అద్దంకి, దయాకర్ నిర్మల జగ్గారెడ్డిలు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గం లోని అమీన్‌పూర్ మున్సిపాలిటీలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కి మద్దతుగా బీరం గూడ కమాన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి ముఖ్య అధితులు గా మంత్రి కొండ సురేఖ టీపీసీసీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్ డిసీసీ అద్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం ముదిరాజ్, ను అత్యధిక మెజార్టీతో విజయం ఖాయమని ఇంద్రమ్మ, పోటి చేసిన గడ్డపై నీలం మదు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో కార్యకర్తలను నూతన ఉత్సవం కనబడుతుందని ఎక్కడికి రా నాకు కార్యకర్తల సంబరాలు చూస్తుంటే నీలం మధు, బారీ మెజార్టీతో విజయం సాదించడం ఖాయమని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అమీన్‌పూర్, తెల్లాపూర్ బిజేపి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు



**ప్రజాపక్షం/సంగెం:** మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించారు. సోమవారం మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా పదో తరగతి 2024.25 ఆధ్వర్యంలో మార్గం సంస్థ కార్యదర్శి సింగారపు బాబు అధ్యక్షతన పదో తరగతి ప్రత్యేక ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ విజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ఏకాగ్రతను క్రమశిక్షణను పెంపొందించుకుంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, ప్రణాళిక, ఏకాగ్రత, ఉత్తమ క్రమశిక్షణతో నిరాశ, నిస్పృహకు లోను కాకుండా ప్రణాళిక ప్రకారం చదివి విజయం సాధించాలన్నారు. పేద విద్యార్థుల విద్యా సంకల్పానికి మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ తోడుగా ఉంటుంది. భవిష్యత్‌లో ఉత్తమ పౌరులుగా మారడానికి పునాది, విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గం సంస్థ అధ్యక్షుడు బొజ్జ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, ఉపాధ్యాయులు సిలువేరు శ్రీనివాసులు, కరుణశ్రీ, కిషన్‌కుమార్, చిర్ర రాజ్‌కుమార్, మొగిలి, చిర్ర ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ కాన్వాయ్‌తో కౌశిక్ రెడ్డి....



**ప్రజాపక్షం, కమలాపూర్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో రోడ్ షో సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీణవంక నుంచి భారీ కాన్వాయ్ బయలుదేరారు. సుమారు 500 వాహనాలతో రోడ్ షో కార్యక్రమానికి బయలుదేరారు. కిలోమీటర్ల పోడవునా కాన్వాయ్ తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెళ్తుతుండడంతో హుజురాబాద్ లోని బిఆర్ఎస్ నాయకుల్లో కొత్త జోష్ వచ్చింది. రోడ్ షో సందర్భంగా వీణవంక నుంచి బయలుదేరిన కౌశిక్ రెడ్డికి అడుగునా ప్రజలు నీరాజనం పట్టారు. దారి వెంట కాన్వాయ్ వెళ్తుంటే జై బిఆర్ఎస్... జై కౌశిక్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. రోడ్ షో జరిగే శనిగరం చేరుకోగానే ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కౌశిక్ రెడ్డితో పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ పై పూలవర్షం కురిపించారు. రోడ్ షోలో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై బిఆర్ఎస్ కు మద్ధతు తెలపడంతో బిఆర్ఎస్ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గండ్ర భీమారావు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల అశోక్, సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సామల మల్లేశం మృతి కార్మికోద్యమానికి తీరని లోటు...



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** సిరిసిల్ల వాస్తవ్యులు ప్రముఖ కార్మిక నాయకులు సిపిఐ సీనియర్ నేత కామ్రేడ్ సామల మల్లేశం మృతి కార్మికోద్యమానికి తీరని లోటని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేనేత కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలను నిర్వహించినారని, తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి బీడీ కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సిరిసిల్లలో నేతన్నల చైతన్యపరిచి లాల్ బావుటా చేనేత, పవర్లూమ్ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేసి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన మల్లేశం సేవలు మరువరానివన్నారు. జీవితాంతం కార్మికుల ప్రయోజనాల కోసం అంకితభావంతో కృషిచేసిన మల్లేశం మరణం పట్ల వెంకట్రాములు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. పాలకులవిధానాలతో కార్మిక వర్గం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని, హక్కుల సాధన కోసం కార్మిక వర్గం సంఘటితమై సమైక్యంగా పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా లావణ్యరెడ్డి నియామకం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకురాలు పెండ్లి లావణ్య రెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా నియమిస్తూ సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సింగపురం ఇందిర నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన లావణ్యరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని, ఎంపీగా కడియం కావ్య గెలుపుకొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళ మృతికి కారణమైన డ్రైవర్ ఆరెస్ట్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ద్విచక్ర వాహనాన్ని ఢీకొని మహిళ మృతికి కారణమైన మినీ ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మండలంలోని ఆలీంపూర్ శివారు పరిధిలో శనివారం ఆయిల్ ట్యాంకర్ ద్విచక్రవాహనంకు ఢీకొట్టడంతో ద్విచక్రవాహనదారుడు నాలోజు తిరుమల చారికి తీవ్ర గాయాలు కాగా అతని భార్య విరమణి అక్కడికక్కడే మృతిచెందిన విషయం విషయం విధితమే. కాగా సంఘటన స్థలంలో సేకరించిన ఆధారాల ప్రకారం ఢీకొట్టిన వాహనం జాతీయ రహదారి సంబంధించిన పనులు చేస్తున్న ఆర్అండ్ కంపెనీకి సంబంధించిన వాహనంగా గుర్తించడం జరిగిందన్నారు. యాదాద్రి జిల్లా యాదాద్రి మండలం బహుపేట గ్రామం యాసోజుగూడ శివారు గ్రామానికి చెందిన నాలోజు తిరుమల చారి విరమణి దంపతులు సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో తిరుమల చారి చెల్లెలు ఇంటికి దుర్గమ్మ పండుగకు వెళ్తున్న క్రమంలో జనగామ నుండి సిద్దిపేట జాతీయ రహదారి ఆలీంపూర్ గ్రామం శివారు వద్ద ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ దయ శంకర్ యాదవ్ ఆర్అండ్ సి కంపెనీలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ అదే సమయంలో లద్నూరు దుర్గమ్మ పండుగకు వెళ్తున్న తిరుమలచారి దంపతులను ఢీకొట్టడంతో విరమణి అక్కడికక్కడే మృతిచెందింది. మహిళ మృతికి కారణమైన ఆర్అండ్‌సీ కంపెనీకి సంబంధించిన మినీ ఆయిల్ ట్యాంకర్ టీఎస్29టీ 7557 వాహనం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ దయ శంకర్ యాదవ్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసిన్నట్లు ఎస్ఐ కంకల సతీష్ కుమార్ తెలిపారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మునిసిపాలిటీ పరిధిలో 5వ వార్డు నీలగిరి స్వామి తండా నందు పైపు లైన్ లీకేజీ కావడం తో ఇబ్బంది పడుతుండగా సమానం కమిషనర్ ఇ జోనా పైపు లైన్ మరమ్మతులు చేసి సమస్య వెంటనే పరిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలం దృశ్యా పట్టణ ప్రజలకు మంచి నీటి ఎద్దడి రాకుండా చూసుకోవడం కోసం 3 టీములను ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు మరమ్మత్తులు చేపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని పాడి గణపతిరెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలో ఎంతో మంది నిరుపేదలు, అభాగ్యులు అన్నం కోసం అలమటిస్తూ ఆయా ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారికి అదే విధంగా రోగులకు అన్నదానం చేయడం అన్ని దానాల కన్నా అన్నదానం ముఖ్యమని ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఉన్న స్వాగత్ రెస్టారెంట్ యాజమాని, హసన్‌పర్తి మండల రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి అన్నారు. సోమవారం పెళ్లి రోజు సందర్భంగా వరంగల్‌లోని హాస్పిటల్‌లో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిడిఓ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఘురామకృష్ణ సూచించారు. బచ్చన్నపేట గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఎంపీడీవో పరిశీలించారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలకు పని కల్పించే విధంగా ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీసినపుడే వారికే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు. పని ప్రదేశాలలో తాగునీరు తప్పకుండా తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే గ్రామాలలో ఏర్పాటుచేసిన నర్సరీల్లో మొక్కల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయితి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి దేవి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/జఫర్గఢ్:** మండలంలోని వడ్డెగూడెం గ్రామానికి చెందిన బీజేపి మహిళా కార్యకర్త బొజ్జు రాణి మృతిచెందిన విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బీజేపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు బీజేపి నాయకులు మృతురాలు రాణి కుమారుడు బొజ్జు శ్రీనుకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆరూరి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్‌గౌడ్, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు గాదెపాక శ్వేత, జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు సింగారపు రమేష్, పండిబోయిన రాజు, మండల అధికార ప్రతినిధి మారెపల్లి రవి, బీజేవైఎం జిల్లా నాయకులు కోరుకొప్పుల లోకేష్‌గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి మేకల పవన్ యాదవ్, బూత్ అధ్యక్షులు దుద్దిల చంద్రమౌళి గౌడ్, గబ్బెట ప్రశాంత్, నాయకులు ఎల్మకంటి రాజు, ఎంఆర్‌పీఎస్ నాయకులు హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయానికి మకర తోరణం బహూకరణ




**ప్రజాపక్షం/గణపురం:** తగణపురం మండలంలోని మైలారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి లక్ష్మారెడ్డిపల్లి వాస్తవ్యులు రామిడి కోమలాదేవి ప్రకాష్ రెడ్డి దంపతులు,కొడుకు కోడలు రామిడి సునీత అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మకర తోరణం బహూకరించారు. ఈ సందర్భముగా గౌడ సంఘం అధ్యక్షులు పబ్బ సదయ్య గౌడ్, ఆలయ చైర్మన్ మారగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రామిడి కోమలాదేవి ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు బైరగాని కుమారస్వామి గౌడ్,చుక్క రవి గౌడ్, మార్క గోపాల్ గౌడ్, పబ్బ శేఖర్ గౌడ్, పబ్బ కుమార్ గౌడ్, పబ్బ రమేష్ గౌడ్,పబ్బ రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ : విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని వెలికట్టె గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే తొర్రూరు పట్టణానికి చెందిన బసనబోయిన కుమారస్వామికి చెందిన పాడి గేదె రోజువారిగా వెలికట్టె గ్రామ శివారులో మేత మేస్తూ వెలికట్టె చెరువు కింద మత్తడి వాగులోకి నీళ్ళ కోసం వెళ్ళగా అక్కడ నీటిలో కరంటు వైర్లు తెగి నీళ్ళలో ఉండటంతో పాడి గేదె నీళ్ళు తాగుతున్న క్రమంలో విద్యుతా షాక్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. బాధితుడు కుమారస్వామి మాట్లాడుతూ గేదె విలువ సుమారు 80 వేలు ఉంటుందని, రోజూ 8 లీటర్లు పాలు ఇచ్చేదని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/గణపురం: గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ వారి ఆహ్వానం మేరకు వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు కొయ్యడ భద్రయ్యసోని గార్లను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.అనంతరం గ్రామానికి చెందిన మేడిపెల్లి సతీష్ అనే యువ రైతు పొలంలో పాముకాటు కు గురై చికిత్స తీసుకున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, ఓద్దులే అశోక్ రెడ్డి, వీసం భరత్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మాంసం విక్రయించరాదు

## మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప అశోక్ గౌడ్



ప్రజాపక్షం/నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలోని మాంసం విక్రయదారులు మాంసమును బహిరంగ ప్రదేశాలలో విక్రయించరాదని మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మాంసం విక్రయదారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ పాత మార్కెట్ ముందర మాంసం విక్రయాలు జరపడంతో అట్టి రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం పాత మార్కెట్ స్థలంలోనే షెడ్లను నిర్మించుకొని మాంసం విక్రయించాలని మాంసం విక్రయదారులకు సూచించారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాలలో మాంసం విక్రయిస్తే అట్టి మాంసం పై దుమ్ము దూళి పడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. మాంసం విక్రియదారులు పరిశుభ్రమైన మాంసాన్ని విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, పంబల్ల రామ్ చందర్, నాయకులు బాల్ రెడ్డి, విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధితుడి కుటుంబానికి

## కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/ఏటూరు నాగారం: అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాధిత కుటుంబానికి సోమవారం 5000/రూ.ఆర్థికసహాంయ. పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు అందించారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షులు చిట మట రఘు సూచనలమేరకు రామన్నగూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం, రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బద్ది రవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పిండం జరిగింది. అదేవిధంగా దశదిన కర్మ కార్యక్రమానికి 50కేజీల రైస్. 5000/ ఆర్థిక సహాయం మండల మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మేడారం డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ కోడి రాంగోపాల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, తోట మహేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

## అడవి జంతువుల వేటకు తీగలు అమర్చితే కఠిన చర్యలు




ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలంలోని దమ్మూరు గ్రామంలో సోమవారం ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో తనిఖీలు నిర్వమించి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాన్ను పార్లమెంట ఎన్నికల్లో తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల వేళ పోలీసులు అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుంటారని,అడవుల సంరక్షణకు అటవీ శాఖ అధికారులు నిరంతరం విధి నిర్వహణలో భాగంగా అడవుల్లో తిరగుతుంటారని అన్నారు. వేటగాళ్లు అటవీ జంతువుల వేటకు తీగలు అమర్చితే అధికారులకు ప్రాణాపాయం ఉంటుందని జంతువుల కోసం తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ మేరకు వేటగాళ్లుగా భావిస్తున్న పలువురిని పోలీస్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.అనంతరం పంకెన గ్రామ ట్రాక్టర్ సంఘం సభ్యులకు వాహనాలకు సంబందించి సరైన దృవీకరణ పత్రాలుకలిగి ఉండాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి నెల రోజుల పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు





ప్రజాపక్షం/నెక్కొండః రైల్వే స్టేషన్లు, రైల్వే మూడవ లైన్‌లు అభివృద్ధిలో భాగంగా సోమవారం నుండి నెక్కొండ రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లే హాల్టింగ్‌లు నిలిపి వేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. నెక్కొండలో కృష్ణ ఎక్స్‌ప్రెస్, గోల్కొండ ఎక్స్‌ప్రెస్, ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్, ఈ మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లు నెల రోజుల పాటు నెక్కొండ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ రద్దు చేశారు. ప్రయాణికులు ఇది గమనించి వారి గమ్యాలకు వేరే మార్గాలలో వెళ్ళాలి. అయితే 7 నుండి 8 మండలాల ప్రజలు నెక్కొండ రైల్వే స్టేషన్ నుండి వారి గమ్య స్థానాలకు నిత్యం వేలాది మంది వెళ్తారని దీనిని దృష్టిలో పెట్టుకొని రైల్వే ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయంగా వేరే రైళ్లను ఇక్కడ ఆపాలంటూ రైల్వే అవేర్‌నెస్ ఫోరం గత వారం రోజుల క్రితమే స్టేషన్ మాస్టర్‌కు ఉన్నతాధికారులు స్పందించాలని రైల్వే అవేర్‌నెస్ ఫోరం కమిటీ సభ్యులు రైల్వే ఉన్నతాధికారులను కోరారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

ప్రజాపక్షం/తొర్రూరుః మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థుల జీవితాలలతో చెలగాటం ఆడొద్దని సీవైఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం కళాశాల ముందు విద్యార్థులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయ ఐదవ సెమిస్టర్ ఫలితాలు వచ్చి మూడు నెలలు అవుతున్నా తొర్రూరు పట్టణంలోని సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫలితాలు మాత్రం రాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం చేసిన తప్పుకు విద్యార్థులు బలి అవుతున్నారని, కళాశాలలో బిఎ, బిజెడ్‌సీ, బిఎస్సీ విద్యార్థులు సుమారు 200 మంది ఉన్నారని, వీరి ఐదవ సెమిస్టర్ ఫలితాలు ఇంత వరకు రాలేదన్నారు. ఆరవ సెమిస్టర్ పరీక్షలు రాసే సమయం వచ్చిందని, అయినా ఐదవ సెమిస్టర్ ఫలితాలు రాలేదని, ఇదేమిటని కళాశాల యాజమాన్యంను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. వెంటనే కాకతీయ విశ్వవిద్యాలయం అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పవన్, మనోజ్, రమేశ్, శివ, ఉదయ్, వెన్నెల, హారిక, జాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమాక్య అధ్యక్షుడు కాంగ్రెస్ వృథ్వీరాజ్ కాంగ్రెస్‌లో చేరిక




ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః రైతు సమెఖ్య అధ్యక్షుడు వృథ్వీరాజ్ కాంగ్రెస్‌లోనికి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు టీఎస్ఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ,నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ , ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో కెసిఆర్‌కు బిఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం



ప్రజాపక్షం/తొర్రూరు : పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగావరంగల్ నుండి ఖమ్మంకు రోడ్ షోకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు తొర్రూరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కేసీఆర్ బిఆర్ఎస్ శ్రేణులకు బస్సులో నుండే అభివాదం చేశారు. తొర్రూరు పట్టణం అంతా గులాబీ మయంగా మారింది. ఒక్కసారిగా బిఆర్ఎస్ శ్రేణులలో నూతనం ఉత్సాహం నిండింది.

## ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వడ్డూరి



ప్రజాపక్షం/నెక్కొండః ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వడ్డూరి కుమారస్వామిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మేడ పాపయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెదాసి మోహన్ ఆ ప్రకటనలో ఈ రోజు నుండి ఈ నియామకం అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు పాపయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కుమారస్వామి అన్నారు. కమ్యూనిటీ కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. కుమారస్వామి నియామకంపై ఎంఆర్‌పిఎస్ గ్రామ, మండల, జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆహ్వాన పత్రిక అందజేత



ప్రజాపక్షం/గజ్వేల్: గజ్వేల్ పట్టణంలోని పురాతన శ్రీ సీతా రామ ఉమామహేశ్వర ఆలయ ఉత్సవాలు మే 1వ తేదీ నుండి ప్రారంభం కానుండగా, సోమవారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, ఉత్సవ కమిటీ సభ్యులు కళ్యాణ్కర్ నర్సింగ రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు దుర్గా ప్రసాద్, నాగేందర్ రా పాల్గొన్నారు. కాగా ఉత్సవాలకు, అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహకారం ఉంటుందని ప్రతాప్ రెడ్డి పేర్కొనగా, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో... మృతుని నేత్రాలు సేకరణ




ప్రజాపక్షం/గజ్వేల్: మరొకరికి కంటూ చూపు కలిగించే నేత్రదానం గొప్పదని కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త, నాచగిరి ఆలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ గుప్త పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్ లో ఆర్యవైశ్య సంఘం నేత గుడాల నారాయణ గుప్త సోమవారం మృతి చెందగా, విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను సంప్రదించారు. ఆయితే వారి అంగీకారం మృతుని నేత్రాలు సేకరించి గజ్వేల్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందత్వంతో బాధపడే వారికి నేత్రదానం బ్రతుకు తెరువు చూపుతో ఆసరా, ధైర్యం, కల్పిస్తుందని చెప్పారు. కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుడాల వెంకటేష్, కిరణ్, చంద్ర శేఖర్, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రం లోని అంగన్‌వాడి 1, 2, 3, 6 సెంటర్లలో గ్రాడ్జ్‌యేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీడబ్ల్యూవో జయంతి, మండల సూపర్‌వైజర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలని అపుడే వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం పిల్లలతో ఆటలు, పాటలు, రైమ్స్, కథలు వంటి ఫ్రీ స్కూల్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలితలు, పిల్లలు, అంగన్వాడి టీచర్స్ మహాముద, సరిత, ఉప్పులక్ష్మి, మంజుల, ఆయాలు యాదమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మృతి....

**ప్రజాపక్షం/శివంపేట:** ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతున్న వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లింగోజీగూడ తండాలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లింగోజీగూడ తాండకు చెందిన మాలోత్ విఠల్ (54) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా గత వారం రోజుల నుండి మానసికంగా బాధపడుతున్న ఈనెల 28న రాత్రి పొలానికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి బయలుదేరి వెళ్లిన విఠల్ తన పొలంలో గల గుడిసెలో చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. సోమవారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా విఠల్ మృతదేహం లభించిందని, మృతుని భార్య మాలోత్ లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ రాజనర్సింహ పూజలు



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః** మండల కేంద్రమైన రాయికోడ్‌లోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర ఆలయ జాతరోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ,జహీరాబాద్ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల సందర్భంగా పల్లకి సేవ ,అగ్నిగుండం, కళ్యాణ మహోత్సవం , తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రేశ్వర ఆలయం నుంచి బసవేశ్వర ఆలయం వరకు రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, పీఏసిఎస్ చైర్మన్ నాగిశెట్టి , పీఏసీస్ చైర్మన్ నాగిశెట్టి, పీఏసీఎస్ , మాజీ చైర్మన్ నజీర్ పటేల్, నాయుకలు బస్వరాజ్ పాటిల్ ,హహంకాళి, శశికాంత్ పాటిల్, అమృత్ రెడ్డి సాలె నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**ప్రజాపక్షం/నర్సాపూర్:**6 గ్యారంటీలు పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని తుజల్‌పూర్, తిరుమలాపూర్, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి లింగాపూర్, అచ్చంపేట్, నారాయణపూర్, మంతూర్, కాజిపేట్ రెడ్డి పల్లి, గ్రామాలలో ఉమ్మరంగ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలతో ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు తెలంగాణ ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఇంటింటికి మంచినీరు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, న్యూ క్రీం క్రీట్, కెసిఆర్ కిట్ లాంటి ప్రజలకు అందజేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఆరోగ్యానికిల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె అన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ కులం మతాలకు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గతంలో శ్రీరాముడికి యజ్ఞాలు పూజలు నిర్వహించుకున్న ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె అన్నారు. అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తన సొంత నిధులతో విద్యా వైద్యం పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లిలకు ఒక్క రూపాయికి ఫంక్షన్ హాల్ ఇవ్వడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మున్సిపల్ వైస్



చైర్మన్ నయీమ్ ఉద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి, కర్ణాకర్ రవి, సురేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యం గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో... కెసిఆర్ చరిష్మాకు తిరుగులేదు

**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్రంలో కెసిఆర్ చరిష్మా ఏ మాత్రం తగ్గలేదని, తెలంగాణలో చేపట్టిన బస్సు యాత్రకు జనం బ్రహ్మరథం పడుతున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తునికి ఖాల్సలో తాజా మాజీ సర్పంచ్ సంధ్య జానీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీపీ అధ్యక్షులు లతా రమేష్ గౌడ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. అయితే దోచుకున్నోడు, దొంగలే పార్టీ మారుతున్నరని, పదవి కాంక్ష, అధికార వ్యామోహంతోనే వారు పార్టీ నుండి వైదొలిగినప్పటికీ కార్యకర్తలకు కొదవలేదని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో చేసిన తప్పిదాలను పునరావృతం కాకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని కోరారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులు, యువత, మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, నిలదీస్తున్న పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు బనా



యిస్తూ వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. కాగా రాజకీయ లబ్ధి కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ప్రజలను పక్కదారి పట్టిస్తుండగా, రాష్ట్రంలో 14 స్థానాలు గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలపై నిలదీయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూదరి యాదగిరి గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ భీం రెడ్డి, మాజీ ఎంపీటీసీ జయరాంలు గౌడ్, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ రాములు గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు మురళి గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జయపాల్ రెడ్డి, పార్టీ వైస్ ప్రెసిడెంట్ గణేష్, జెల్ల మల్లేశం, బాబు గౌడ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రలో కెసిఆర్



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం హనుమకొండ నుండి బయలుదేరి ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వెళుతున్న సందర్భంగా వర్ధన్నపేట కు చేరుకున్న బిఅర్ఎస్ అధినేత మంత్రి కేసీఆర్ కు గణస్వాగతం పలికారు. బిఆర్ఎస్ శ్రేణులు, పోవుల వర్షం కురిపిస్తూ కెసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బస్సు లో నుండి కెసిఆర్ అభివాదం చేస్తూ ముందుకు వెళ్లిపోయారు. ఈరోజు జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు తుల కుమారస్వామి, మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## చెక్ పోస్ట్ ను పరిశీలించిన నోడల్ అధికారి ఇ.జోనా



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం హసన్ పర్తి మండలం అనంత సాగరం చెక్ పోస్ట్, వర్ధన్నపేట మండలం డి.సి తండ వద్ద ఉన్న ఎస్ఎస్‌టీ చెక్ పోస్టులను వర్ధన్నపేట మున్సిపల్ అధికారి ఎన్నికల నోడల్ అధికారి ఇ జోనా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో 3 టిమ్ ల అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించాలి తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అభివృద్ధే....సొసైటీ లక్ష్యం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** కొత్తపల్లి రైతు సేవ సహకార సంఘం (సొసైటీ) రైతే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఆయన డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ప్రణీత్ నాయక్ తో కలిసి పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రుణాలు, గోదాం, ఫర్టిలైజర్, పెట్రోల్ బంక్, రైతు నేస్తం రుణాలు, హౌసింగ్, బైక్ లోన్లు ద్వారా ఈ ఏడాది రెండు కోట్ల నలభై ఏడు లక్షల ఆదాయం సొసైటీకి సమకూరే విధంగా కృషి చేశామన్నారు. పెట్రోల్ బంక్ లో పెట్రోల్, డీజిల్ ల లో ధరల వ్యత్యాసం లేకుండా, నాణ్యత, కొరతల లో భేదం లేకుండా స్వచ్ఛందంగా రైతులకు సేవలు అందిస్తామన్నారు. సొసైటీ పాలకమండలి సభ్యులు రైతులకు అండదండలుగా ఉంటూ అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నామ



న్నారు.. సొసైటీ డైరెక్టర్లు శోభారాణి, నరసింహులు, సుధాకర్ రెడ్డి, సంతోషి, నాగమ్మ, మహి పాల్, సత్యనారాయణ ,జాఫర్ అలీ, భీమప్ప ,,పోచరాజు,, కిష్టయ్య, మాజీ జెడ్పిటిసి మల్లప్ప, మాజీ ఆలయ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డితో పాటు వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలు, అందించడంలో ముందంజలో ఏపిజివిబి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రభుత్వం అందించే సబ్సిడీలు కానీ, వివిధ రకాల రుణాలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ముందంజలో ఉందని మెదక్, సిద్ధిపేట జిల్లాల ఏజీఎం ఉదయ్ కిరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో నూతన భవనంలో ఏపీజీవీబీ బ్యాంకును. మేనేజర్ రామ్ చందర్ తో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ఖాతాదారులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వీరిని ఉద్దేశించి



ఆపరేషన్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ, అతి చిన్న భవనంలో బ్యాంక్ నడిపించడంలో ఖాతాదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయని, వారి అవసరాలకు అనుగుణంగా పెద్ద భవనంలో బ్యాంకును ఏర్పాటు చేసుకున్నట్లు వారు తెలిపారు. బ్యాంకులోనే అన్ని సేవలు అందించే విధంగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఏపీజీబీ బ్యాంకు ద్వారా రైతులకు రుణాలు, హౌసింగ్ రుణాలు, వివిధ రకాల ఇన్సూరెన్స్ లు, వాహనాల ఇన్సూరెన్స్ లు, ఆర్డీలు, ఎస్‌బిలు, సేవలు అందిస్తున్నామన్నారు. ఖాతాదారుల సంఖ్యను పెంచి మరింత బ్యాంకు సేవలను మెరుగుపరచాలని వారు సూచించారు. బిజినెస్ సీనియర్ మేనేజర్ రజాక్ పాషా ఫీల్డ్ ఆఫీసర్ వరప్రసాద్, క్యాషియర్ గౌరవ్ గంగ సాగర్ తో పాటు మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, పీటీసీ ఆకుల శ్రీనివాస్ నాయకులు సుభాష్ గౌడ్, నితాలక్ష్మప్ప, నరేందర్ గౌడ్, బాబా గౌడ్, సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై రోడ్డు ప్రమాదం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. కట్ర్యాల గ్రామానికి చెందిన చెంగల అంజయ్య రోడ్డు దాటుతున్న క్రమంలో వర్ధన్నపేట నుంచి వరంగల్ వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. రాయపర్తి కి చెందిన ఎల్లయ్య, బీసీ తాండకు చెందిన రామచంద్రులుగా పోలీసులు గుర్తించారు. గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని ఆంబులెన్స్ లో వరంగల్ ఎంజిఎం తరలించారు.



# సబ్బండ వర్గాల ప్రజల మద్దతు కాంగ్రెస్‌కే



ప్రజాపక్షం/పర్వతగిరి: సబ్బండ వర్గాల ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని సోమారం గ్రామ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సుమారు 50 మంది పర్వత గిరి మండలాధ్యక్షుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వీరికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాత.. కొత్త అనే విభేదాలు లేకుండా ప్రతీ ఒక్కరూ కష్టపడి మన అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ వడ్లకొండ ఎల్లాగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, ఆత్మ డైరెక్టర్ చౌడ సుధాకర్, బత్తుల కృష్ణ, బూత్ కన్వీనర్ బిక్కి వెంకటేశ్వర్లు, బిక్కి యాకనారాయణ, బిక్కి ప్రసాద రావు, పున్నం యాకయ్య, తాటికాయల దర్గయ్య, గుగు లోతు కిషన్, రవి, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ మహ్మద్‌తోపాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధి కార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, జిల్లా ఉపా ధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండలాధ్య క్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, సీనియర్ నాయకులు పల్లెపాటి రతన్‌రావు, చౌడ రాఘ వులు, ఎంపీటీసీ లావుడ్య సరోజన లచ్చునా యక్, వంగాల రవీందర్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో**

* వర్ధన్నపేట మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వ ర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, వర్ధన్నపేట టౌన్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి



ప్రజాపక్షం/రాయపర్తి: మాయమాటలు చెప్పుతూ ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీ లకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా సోమవారం మండంలోనీ తిర్మలాయ పల్లి, కొండూరు, కాట్రపల్లి, పెరికేడు, రాయపర్తి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి స్కాములు తప్ప చేసింది ఏమీ లేదనీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ నేతలు చేసే అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశంను 100 సంవత్సరాల అభివృద్ధి చేస్తుందనీ అన్నారు.బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ విష ప్రచారాలు చేస్తుంది. వరంగల్ పార్ల మెంటు అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతా నని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ లేగ రాంమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, రాజేశ్వర్ రావు, పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. వృద్ధులకు బిపి, షుగర్, రక్తపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఇలాంటి వైద్య శిబిరాలు వృద్ధులంతా సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊసకోయిల ప్రకాష్, డాక్టర్లు డా.జె. కిషన్‌రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, రెడ క్రాస్ సిబ్బంది గుల్లెపల్లి శివకుమార్, అరువ గంగాధర్, అనిల్, జక్కోజు నరసింహా చారి, రాజు, నాయకులు గజ్జల రమేష్, ఒల్లాల రమేష్ శ్రీరామోజు మొండయ్య, బొల్లంపల్లి రాజు, అంబాల రాజ్ కుమార్, బొల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో బిఆర్ఎస్ మూతపడుతుంది

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల తరువాత మరో మూడు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ మూతపడబోతున్నదని మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థి తీన్మార్ మల్లన్నతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. హన్మకొండలో జరిగిన బీఆర్ ఎస్ రోడ్ షోలో కేసీఆర్ కడియం శ్రీహరిని ఉద్దే శించి చేసిన వ్యాఖ్యలను ఆయన తిప్పికొట్టారు. తాటికొండ రాజయ్యను ప్రత్యేకంగా తనను తిట్టడా నికే దగ్గర పెట్టుకున్నాడని, రాజయ్యకు టికెట్ ఇస్తే నన్నా పది ఓట్లు పడేవని అన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



ప్రజాపక్షం/మంగపేట: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయం వద్ద మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షన ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఇన్చార్జులు ఇర్సవడ్ల వెంకన్న, పూజారి సురేందర్ బాబు హాజరువటం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ, రాజుపేటలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పయ్యావుల నర్సింహారావు బోనుగు వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీనమ్మి వచ్చారు. కాంగ్రెస్ అంటేనే త్యాగాల పార్టీ, భారత దేశానికి స్వాతంత్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, భారతావని సంకెళ్ల తెంచి భరతమాత నుదిట సింధూరం దిద్దిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ, అటు వంటి కాంగ్రెస్ పార్టీని కొందరు నాయ కులు విమర్శించడం సిగ్గు చేటు అని అన్నారు. ఇప్పుడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచి, ఇంధనం ధర పెంచి, జి.ఎస్టీ ద్వారా పేదల నడ్డి విరుస్తూ, ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తుల చేతిలో దేశం యొక్క భవిత వ్యాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొ డుతూ, కావాలని మతం పేరిట మారణ హోమం చేస్తూ భారత దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మాజీ మార్కెట్ ఛైర్మన్ మాజీ జడ్పీటీసీ ఆక రాధాకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ లు పూజారి సమ్మయ్య, మసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, టీవీ హైదయ్ తుళ్ళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపు ఖాయం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యని అధిక మెజారిటీ తో గెలి పించాలని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు, నగర మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు అన్నారు. సోమవారం వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశం లో ఆయన మాట్లాడుతూ, కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కొండ దంపతులు ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నామన్నారు. దేశాన్ని ప్రైవేటీకరణ చేసి అతలాకుతలం చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టివే సిన కేసిఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ గెలుస్తదని కలలు కంటున్నాడని అన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపికి మధ్యనే పోటీ మూడో స్థానంలో బిఆర్ఎస్ ఉంటుంద న్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా 14 సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మల్యాల వీరమల్లయ్య, టి వీరన్న, తదిత రులు పాల్గొన్నారు.

## జన జాతరకు కదులుదాం..కావ్యను గెలిపిద్దాం




ప్రజాపక్షం/చిట్యాల: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న రేగొండ జన జాతర సభకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ప్రజలు భారీగా తరలివచ్చి విజయ వంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాల పల్లి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేఖరుల సమావే శంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి క్రిష్టయ్య మాట్లాడుతూ నేడు భూపాల పల్లి జిల్లా రేగొండలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనజాతర సభను విజయ వంతం చేయాలని భూపాలపల్లి జిల్లా ప్రజ లకు పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఎంఎ ల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు ప్రజల ఆశీ స్సులతో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఎన్నో సేవలు చేస్తున్నారని అలాగే కేంద్రంలో, రాష్ట్రంలో, వరంగల్ పార్లమెంటు స్థానంలో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో దళిత కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, వికలాంగుల జిల్లా కన్వీనర్ కొడారి సారయ్య, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సమ్మయ్య, నాయకులు చిలుముల రాజమౌళి, మహ మ్మద్ నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గ్‌లో మోడీ బహిరంగ సభ




ప్రజాపక్షం/టేక్మాల్ : ప్రధాని నరేంద్రమోడీ అల్లా దుర్గ్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు నవీన్ గుప్తా, భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయం లో జిల్లా కార్యవర్గ సభ్యులు నాయికోటి శామయ్య ఎల్లుపేట రాజు, గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యా నాయక్ అధ్యక్షతన సోమ వారం రోజు టేజు లో జరిగిన విస్తృత స్థాయి సమావే శంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జగదీష్ పాటిల్, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, యువమోర్చా అధ్యక్షులు పవన్, పాల్గొన్నారు.

## మే ఒకటి నుంచి చిత్రకళలో శిక్షణా శిబిరం



ప్రజాపక్షం/హన్మకొండటౌన్ : హన్మకొండకు చెందిన సాగం టీస్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వ ర్యంలో మే ఒకటి నుంచి 21 వరకు చిత్రకళలో వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు అకా డమీ డైరెక్టర్ సాగంటి మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్, పేయింటింగ్, క్రాఫ్ట్స్ వర్క్ అంశాలలో శిక్షణ ఇచ్చిన అనంతరం సర్టి ఫికెట్ అందజేసి వారు వేసిన చిత్రాలను ప్రదర్శనలో పెట్టి, అందరికి పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామని తెలిపారు.యూనివర్సిటీ సమీపంలో గల హన్మకొండ పబ్లిక్ స్కూల్, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ రోడ్‌లో గల సత్యం పబ్లిక్ స్కూల్‌లో, హంటర్ రోడ్‌లోని విసీఎం కర్యాలయంలో మొదటి బ్యాచ్ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రెండవ బ్యాచ్ ఉదయం 10 నుండి 12 గంటల వరకు, మూడవ బ్యాచ్ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు తరగతులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల వారు 8143433337లో సంప్రదించాలని తెలిపారు.

## గిరిజన మహిళలు బోనాల పండుగ



ప్రజాపక్షం/పాపన్నపేట: రాజ్య తండాలో సోమ వారం సాయంత్రం గిరిజన మహిళలు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి బోన మెత్తి గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. అనంతరం ఊరే గింపు గా తరలి వెళ్ళి సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దర్శించుకున్నారు. రాజ్య, కన్య, జయరామ్, రుగ్య, సీత్యా తండా లకు చెందిన మహిళలు, గిరిజన సంప్ర దాయ దుస్తులు ధరించి బోనాలు తీశారు. డప్పు చప్పు ళ్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ శోభ యాత్ర నిర్వ హించారు. గత మూడు రోజులుగా తండా వాసులు కఠిన దీక్ష లతో గడుపుతున్నారు. కార్యక్రమంలో బిఆ ర్ఎస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేశం, రవీం దర్, అనిల్ రెడ్డి, స్థానికులు లోక్య, పీక్య, రాజు, ప్రేమ్,బాబు, టాకిర్య,తది తరులు పాల్గొన్నారు.

# మేడే పోరాట స్ఫూర్తితో తొలగించిన కార్మిక చట్టాలు పునరుద్ధరణకు పోరాడుదాం




ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: మేడే పోరాట స్ఫూర్తితో తొలగించిన కార్మిక చట్టాలు పునరుద్ధరణకై పోరాడుదామని ఏఐటి యూసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో 138వ మేడే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐ టియూసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పోరాడితేనే కార్మికుల కష్టాలు తీరుతాయని అన్నారు. ఇప్పటికే కేంద్రంలోని మతోన్మాద బిజెపి పార్టీ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ తీసుకువచ్చారన్నారు. అందుకే తొలగించిన కార్మిక చట్టాలను సాధించుకోవడానికి మేడే పోరాట స్ఫూర్తితో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులంద రిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన, వంట కార్మికులకు ఆశా, అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు అందరికి కనీస వేతనాలు, రూ.25వేలు అందించాలని రెండవ ఏఏ న్ఎంలు అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల మరణానికి రూ. 10లక్షలు అందించాలని అన్నారు. అందుకే ప్రతి గ్రామంలో ఏఐటియూసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఇంజం కొమురయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఎండి అంజద్ పాషా, బోడ రఘు, హమాలీ నాయకులు ఇనుముల రఘు, పాల్గొన్నారు.

# మంచి మనస్సుతో ఆశీర్వదించండి



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: పేదింటి బిడ్డను, మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలోకి దిగిన నిండు మనస్సుతో ఆశీర్వదించండి ఎల్లప్పుడు మీకు అందుబా టులో ఉంటానని నీలం మధు పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లో గజ్వేల్ మాజీ ఎంఎల్ఎ తూంకుంట నర్సా రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ గుడి నుండి ప్రారంభమైన కాంగ్రెస్ రోడ్ షో జననీరజనం మధ్య గాంధీ చౌక్ వరకు కొనసాగింది. అక్కడ నిర్వహించిన కార్నర్ సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏడు సెగ్మెంట్లలో వారంలో ఒక సారి అందరికి అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎంపి నిధులతో నియో జక వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తానని అన్నారు. జిల్లాలో ఉన్న పారిశ్రామిక వేత్తలతో సమావేశమై స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలపై చొరవ చూపుతానని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు చేప్పే మాయ మాటలకు మోసపోకుండా ప్రజారంజక పాలన అందిస్తున్న కాంగ్రెసు పార్టీని ఆధారించాలని కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఐదు గ్యారంటీ లను అమలు చేసి ప్రజాపాలన అందిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి సార థ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందనున్నట్లు అన్నారు. గజ్వేల్ నుండి ఎంఎల్‌గా గెలిచిన కెసిఆర్, ఎంఎల్సిగా ఉన్న వెంకట్రాంరె డ్డిలు ఎప్పుడైన ప్రజాక్షేత్రంలోకి వచ్చార అని ప్రశ్నించారు. అలాంటి వారికి ఓట్లేస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్లు అవుతుందని, ప్రజలు ఆలోచించి ఓట్లేయాలని విజ్ఞప్తి జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు బాలేషంగౌడ్, మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, పశుగణాభివృద్ధి జిల్లా మాజీ అధ్య క్షులు జనార్థన్‌రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ హన్మంతరెడ్డి, మల్లేశం, అయా గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపుకోసం భారీమెజార్టీ అందించాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రె స్‌పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకోసం నియోజక వర్గం నుండి భారీ మెజార్టీ అందించేందుకు ప్రతి కార్య కర్త సైనికుని వలె పని చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కొత్తగా పార్టీ లోకి వచ్చేవారిని వద్దనవద్దని బీఆర్ఎస్ రహిత నియో జకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తను ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. తన గెలుపుకోసం కార్యకర్తలు ఎంత కష్టపడ్డారో కడియం కావ్య గెలుపుకోసం గడపగ డపకు తిరిగి కాంగ్రెస్ అమలుచేసిన 6 పథకాలు గురించి చెప్పి కాంగ్రెస్ మాట మీద నిలబడే పార్టీ అని ఓట్లు అడగాలని సూచించారు. రాహుల్‌గాంధీ భారత ప్రధాని కావాలని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లి రుణం తీర్చు కోవాలంటే కాంగ్రెస్‌పార్టీకి ఓటే యాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మాజీ మంత్రి దయాకర్‌రావు అయోమ యంలో పడ్డారన్నారు. పార్టీలో కొత్త, పాత తేడా లేకుండా అందరు కలిసి పనిచేయా లని సూచించారు. బీజేపి పేదలను ముంచే పార్టీ అనీ ఆ పార్టీకి ఓటేయొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, నాయకులు మల్లారెడ్డి, జలగం కుమార్, గంగు కృష్ణమూర్తి, ఎ రాఘవరావు, కమ్మగాని నాగయ్య, బొమ్మగాని భాస్కర్, ఆదినారాయణ, అను బంధ సంఘాల అధ్యక్షులు హరీష్, గాదెపాక భాస్కర్, ఐలేష్, మణెమ్మ, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, యాక సోమయ్య, బిర్రు సోమే శ్వర్, బాలరాజు, కృష్ణమూర్తి, చంద్రయ్య, వెంకటేష్, వెంకన్న, రమేష్, శ్రీనివాస్, కిషన్ నాయక్, ఎల్లయ్య, రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామ రక్ష



ప్రజాపక్షం/గజ్వేల్: తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం దాచా రంలో ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసిన వెంకట్రాం రెడ్డిని గెలిపిస్తే పేద ప్రజలకు అండగా ఉండి ఆదుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఆయితే నేతలు పోయినంత మాత్రాన ఇలాంటి నష్టం లేదని, ప్రజలు మాత్రం బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేప ట్టగానే సాగునీరు, తాగునీరు, విద్యుత్ సమస్యలు పున రావృతమైనట్లు ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని స్పష్టం చేశారు. పంట రుణమాఫీ, రూ 500 బోనస్, విద్యార్థులకు స్కూటీల పంపిణీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు, ధాన్యం కొనుగోలు తదితర హామీలు ఏమయ్యాయని నిలదీశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అశోక చక్రవర్తి పాలన గుర్తు చేయగా, ప్రస్తుతం రాష్ట్రం అన్ని రంగాల్లో అస్తవ్యస్తంగా మారిం దని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి డాక్టర్ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, సమన్వయ సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, దయాకర్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ రవీం దర్ రెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, నర్సింహులు, అశోక్ రావు, రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సందీప్ రెడ్డి, నర్సింలు, శివకుమార్, మోహన్ బాబు, పర్వతాలు, వెంకటేష్, బాల్ నర్సు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమాగం



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమవుతున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ధ్వజ మెత్తారని విమర్శిం చారు. టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా హవేలి ఘనపూర్ మండలంలో పోచమ్మ రాల్, బొగడ భూపతిపూర్, శాలిపేట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ పాద మహిమతో తెలంగా ణలో కరువు రాజ్యమేలుతుందన్నారు. ఒకవైపు అడుగంటుతున్న భూగర్భ జలాలు, దానికి తోడు కరెంటు కష్టాలు రైతులను ఆగం చేశాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ముఖ్యమంత్రి కేసీ ఆర్ పేద ప్రజలకు, రైతులకు అందించిన సంక్షేమ ఫలాలు ఒక్కటొక్కటిగా కనుమరుగవుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. రైతు బంధు, వృద్యాప పింఛన్, కెసిఆర్ కిట్ కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని విమ ర్శించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జగపతి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కిషన్ గౌడ్, బాల్ రెడ్డి,సీనియర్ నాయకులు కొంపల్లి సుభాష్ రెడ్డి, సతీష్ రావు, సాప సాయిలు, మేకల సాయిలు పాల్గొన్నారు.

# పేదల కోసం రూ. 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు



ప్రజాపక్షం/గజ్వేల్: గజ్వేల్ నియోజకవర్గంపై మంచి పట్టు, అవగాహన కలిగిన పూర్వ కలెక్టర్, బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి అండగా నిలిచి అభివృద్ధికి బాటలు వేసుకుందామని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త స్పష్టం చేశారు. సోమవారం శ్రీ కోట మైసమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారా నికి శ్రీకారం చుట్టారు. అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతు తెలుపుతూ కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు గత కెసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథ కాలపై ప్రజలను చైతన్యం చేశారు. పూర్తి స్థాయిలో ఆలో చించిన అనంతరం వెంకట్రాం రెడ్డిని బరిలో నిలిపినట్లు తెలిపారు. దీంతో కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయ కుండా రూ 100 కోట్ల వ్యయంతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవడానికి ముందుకు వచ్చినట్లు పేర్కొ న్నారు. ప్రజలు వాస్తవాలను గ్రహించి వెంకట్రాం రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. మెదక్ గడ్డ అంటేనే బిఆర్ఎస్ పార్టీ అడ్డ అని, మాజీ మంత్రి హరీష్ రావు సభలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వివ రించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియోద్దీన్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా వార్డ్ కౌన్సిలర్లు భాగ్య లక్ష్మి దుర్గా ప్రసాద్, బొగ్గుల చందు, ఉప్పల మెట్టయ్య గుప్త, రహీం, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ ఇస్మా యిల్, షరీఫా ఉమర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణా రెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి




ప్రజాపక్షం/ శివంపేట: శివంపేట మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్య క్షులు కల్లూరు హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపిటి సిలు అధికారులు హాజరయ్యారు ఈ సంద ర్భంగా మండల పదాధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా మండలం నుండి గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా చూడాలని మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందితో ఎంపీపీ కల్లూరు హరికృష్ణ మాట్లాడుతూ గుండ్లపల్లి పోతుల గూడ నవపేట్ లచ్చిరెడ్డిగూడెం సికిం దలాపూర్ తదితర గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామాలకు ప్రత్యా మ్నాయంగా బోర్ బావుల నుండి పైప్ లైన్ వేసి ఆయా గ్రామాలకు నేటి సమస్య రాకుండా చూడాలని అధికా రులకు సూచించారు. గ్రామాలలో తాండాలలో ఏమైనా సమస్యలు అంటే ఎంపిఓ గారికి సమాచారం అందించా లని అలాగే ఎంపీవో గ్రామాలను తాండాలను పర్య టించి సమస్యలు పరిష్కరించే విధంగా కార్యదర్శులతో కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు రేవా రమాకాంత్ రెడ్డి ఎంపీడీవో నాగేశ్వర్ ఆర్డబ్ల్యూఎస్ డీఈ కిషన్ మండల కో ఆప్షన్ సభ్యులు లాయక్ ఎంపీటీసీలు వాణి రామ్మో హన్ రెడ్డి ఆకుల ఇందిరా శ్రీనివాస్ దశరథ్ గోవింద నాయక్ వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు

# పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న దేవేందర్ రాజు



ప్రజాపక్షం/పటాన్‌చెరు : సంగారెడ్డి జిల్లా పటా న్‌చెరు మండలం ఇంద్రేశం సమీప సిటిజన కాల నీలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఏబిసిడి డాన్స్ స్టూడియో బ్రాంచ్ ను దేవేదర్‌రాజు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల డుతూ యువకులు సొంత కాళ్లపై నిలబడుతున్న యువతను చూసి ఆనందించారన్నారు. . అలాగే పటాన్చెరు పట్టణం జేపి కాలనీ మెడికల్ సాయి ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్స్ వారి సౌజ న్యంతో ఏర్పాటు చేసినటువంటి ఫ్రీ మెడికల్ క్యాంప్ ను సందర్శించారు. పేదలకు ఉచితంగా వైద్యం ఇవ్వడం సంతోషకరమైన విషయమని దేవేందర్ రాజు అన్నారు. యువత చెడుదారుల వదిలి మంచి మార్గాలలో నడవాలని దేవేందర్ రాజు అన్నారు.